సాహితీ గవాక్షం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-07-2025,సోమవారం

# ముగ్గు పోయని ఇళ్లు రద్దు ఆగస్టు 1 వరకు అవకాశం

**జూలై21, హైదరాబాద్:** తెలంగాణలో పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. వరకు ముగ్గు కూడా పోయలేదని తెలుస్తోంది. వారందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ షాకింగ్ న్యూస్ కొద్ది రోజుల క్రితమే చెప్పిన సంగతి తెలిసిందే. ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టకపోతే




వీటిని4 విడతలుగా అమలు చేయనున్నారు. మొదటి విడతలో ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు అందిస్తున్నారు. అయితే ఇళ్లు మంజూరైన చాలా మంది లబ్ధిదారులు ఇప్పటి మంజూరు రద్దు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారులకు ఆగస్టు 1వ తేదీలోగా ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టకపోతే మంజూరు రద్దు చేస్తామని స్పష్టం చేసిన విషయం విధితమే. 2024లో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం. రాష్ట్రంలోని పేదలందరికీ ఆశ్రయం కల్పించే బృహత్తర లక్ష్యంతో రూపొందించింది. ప్రభుత్వం ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లను కేటాయించాలని నిర్ణయించి రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో కలిపి 4.5లక్షల గృహనిర్మాణాలకు రూ.22,500 కోట్ల బడ్జెట్ను కేటాయించారు. ఈ పథకం కింద. సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. భూమి లేనివారికి ఉచితంగా భూమితో పాటు ఆర్థిక సహాయం కూడా లభిస్తుంది. ఈ ఆర్థిక సహాయం నాలుగు విడతలుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ అవుతుంది. నిర్మాణ పురోగతిని బట్టి నిధులు విడుదల చేస్తారు. జిల్లాకలెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగాలు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షిస్తాయి. నాణ్యతా ప్రమాణాలను, సకాలంలో పూర్తి అయ్యేలా చూస్తాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లాలో పర్యటించినప్పుడు ఆగస్టు 1లోగా ముగ్గు వేసి నిర్మాణం ప్రారంభించకపోతే లబ్ధిదారుల ఇళ్ల మంజూరు రద్దు కావచ్చని గట్టిగా హెచ్చరించారు. ఈ గడువును పాటించాలని. లేనిపక్షంలో ఆర్థిక సహాయం రద్దు చేయబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మొదటి విడతలో సొంత భూమి ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తుండగా. రెండవ విడతలోభూమి లేని నిరుపేదలకు అవకాశం >>2

## మేటి ఐటి కేంద్రంగా విశాఖ



**జూలై 21, (విజయవాడ):** రాష్ట్రంలోని ద్వితీయశ్రేణి నగరాల్లోనూ ఐటి హబ్లు గన్నవరంప్రపంచస్థాయి ఐటి కేంద్రంగా విశాఖ పట్నంను అభివృద్ధి చేస్తామని ఈదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐటీశాఖా మంత్రి నారాలోకేష్ తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరం ఐటిపార్క్ మేధాటవర్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కోడింగ్కార్యకలాపాలు నిర్వహించే ఈక్లాట్ ఐటి సంస్థను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో విశాఖపట్నం ఐటి కి చిరునామాగా మారతు ందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలతో పాటు ద్వితీయశ్రేణి నగరాల్లోనూ ఐటి హబ్లు ఏర్పాటుకావాలని ఇందు కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటు ందన్నారు. ఒకే రాజధాని అమరావతి అభివృద్ధి వికేంద్రీకరణ తమ కూటమి ప్రభుత్వ నినాదం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి వికేంద్రీకరణే మార్గం: ఐటీ, పరిశ్రమల ద్వారా లక్షలాది >>2

## తెలంగాణ రైజింగ్2047.రాష్ట్రం అందరినీ ఆహ్వానిస్తోంది : సీఎం




**జూలై21, హైదరాబాద్:** దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. మహారాష్ట్రాలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. వివిధ భాషల లిపితో తెలంగాణ మ్యాప్ తాజాగా తెలంగాణ రైజింగ్2047 పేరుతో వివిధ భాషల లిపి తో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో స్వాగతం అనిరాసి ఉంది. హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది అని పోస్టర్ టైటిల్ తో పాటు తెలంగాణ రైజింగ్2047 వెల్కమ్స్ లోగో, సీఎం రేవంత్రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదలఅయింది. పెట్టుబడులు, వ్యాపారం, జాబ్, చదువు, సెటిల్ అవ్వడానికి, ట్రావెల్ చేయడానికి హైదరాబాద్ రావొచ్చని పోస్టర్లో అర్థమవుతుంది. అలాగే మీరు ఏ భాష మాట్లాడినా, ఏ దుస్తులు ధరించినా, ఎవరితో నివసిస్తున్నా, మీరు నమ్మే విశ్వాసం ఏదైనా. కూడా హైదరాబాద్ మిమ్మల్ని స్వాగతిస్తోంది అని పేర్కొన్నారు. ఈ పోస్టర్ వైరల్ అవ్వడంతో అంకిత్ కుమార్ అవస్థి అనే యూజర్ ఎక్స్ వేదికగా ఫోటోను షేర్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్పై ప్రశంసల జల్లు కురిపించారు. భాష పేరుతో రాజకీయాలు నడుస్తున్నవేళ సీఎం రేవంత్రెడ్డి తీసుకున్న చొరవతో ఉత్తేజకరమైందని పేర్కొన్నారు. లేబర్, ట్యాలెంట్ అనేది >>2

# పాతబస్తీలోని అన్ని ఆలయాల్లో అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలు



**జూలై21, హైదరాబాద్(చార్మినార్):** హైదరాబాద్ పాతనగరంలో ఆదివారం అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి. ఆషాడ మాసం సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాతో అందంగా అలంకరించారు. అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం హరిబౌలి బంగారు మైసమ్మదేవాలయం, మీరాలమండి మహంకాళేశ్వరి కాళేశ్వరి ఆలయం, సుల్తాన్ షాహి జగదాంబ ఆలయం. ఉప్పు గూడమహంకాళి ఆలయం, చార్మి నార్ భాగ్యలక్ష్మీ మందిరం, దూద్బౌలిలోని మహ రాజంజ్ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంతో పాటు పాతనగరం ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి పరిధిలోని ఇరవై రెండు దేవాలయాలలో ఆదివారం ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. అమ్మ వారికి పట్టు వస్త్రాలు అందచేశారు శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి దేవాలయంలో ప్రభుత్వం తరుపున అమ్మ వారికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటి స్పీకర్ రామచందర్ నాయక్, మాజీ మంత్రి గీతారెడ్డి, బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, ఉమ్మడి దేవాలయాల ఊరే గింపు కమిటి చైర్మన్ జి. రాఘవేందర్, కమిటి ప్రతినిధులు ఎస్.పి. క్రాంతి కుమార్లు అమ్మవారికి పూజలు నిర్వహించారు. సుల్తాన్షా శ్రీ జగదాంబ ఆలయంలో కమిటి చైర్మన్ రాకేష్ తివారి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. టిపిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, ఎంపి ఈటల రాజేందర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్తో పాటు పలువురు ఆలయాన్ని సందర్శించి అమ్మ వారికి పూజలు జరిపారు. పాతబస్తీ దూద్బాలిలోని >>2



## వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్. క్రికెట్ స్టేడియానికి సీఎం ఆమోదం

**జూలై21, తెలంగాణ క్రీడా రంగంలో** మైలురాయిగా నిలిచే విధంగా వరంగల్ జిల్లాకు త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రాబోతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజా నిర్ణయం మేరకు, వరంగల్లో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇదే కాదు, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు కూడా అధికారికంగా ఆమోదం పొందింది. ఈ శుభవార్తను ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్వినిరెడ్డి, రేవూరి ప్రకాశ్రెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా వినిపించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో, స్టేడియం నిర్మాణ అవసరాన్ని వెల్లడించిన ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సీఎం రేవంత్ స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అతిపెద్ద నగరంగా అంతర్జాతీయ స్థాయిలో ఉండేలా క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు త్వరలోనే స్థల పరిశీలన చేపట్టి, 10 రోజుల్లో జీవో (బి.వీ.) జారీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనితోపాటురాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై >>2

## ఉస్మానియావర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇస్రో చైర్మన్ నారాయణన్



**జూలై21, హైదరాబాద్:** వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఇస్రో ఛైర్మన్ హాజరు కానున్నారు. యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో ఆగస్టులో నిర్వహించను న్నారు. 1917లో ఏర్పడిన ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాత కోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను యూనివర్సిటీ ఇప్పటికే ప్రారంభించింది. 84వ స్నాతకోత్సవ కార్యక్రమానికి అతిథిగావి నారాయణన్ ఆగస్టులో జరగనున్న 84వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ పాల్గొని ప్రసంగిస్తారని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం ప్రకటించారు. యూనివర్సిటీ కులపతి >>2

# చిన్నపిల్లలు ఉంటే రెట్టింపు జరిమానా



**జూలై21, చిన్నపిల్లలు వాహనాలను** నడపడం, ముగ్గురు నలుగులు యువతీయువలు హెల్మెంట్ లేకుండా డ్రైవ్ చేస్తుంటారు. మరికొందరైతే త్రిల్ కోసం ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలను పోగోట్టుకుంటున్నారు. ఇంకా కొందరైతే మొత్తం కుటుంబంలో నలుగురు ఐదుగురు ఉంటే అందరూ ద్విచక్రవాహనాల్లోనే ప్రయాణిస్తుంటారు. ట్రాఫిక్ పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా, ఎంత చెప్పినా వీరి ప్రవర్తన మారదు. అయితే తాజాగా కేంద్రప్రభుత్వం వాహనదారులకు ఝలక్ ఇచ్చింది. కొత్త ప్రతిపాదనలు ద్విచక్ర వాహనదారులు చిన్న పిల్లలతో కలిసి వెళ్తూ ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే హనదారులకు రెట్టింపు జరిమానా విధించాలని రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదించింది. వాహనదారుల భద్రతను, జవాబుదారీ తనాన్ని పెంపొందించేందుకు ఈ ప్రతిపాదన చేసింది. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటింపు లేదా ఉల్లంఘన ఆధారంగా డ్రైవర్లకు మెరిట్ అండ్ డీమెరిట్ పాయింట్ విధానాన్ని కూడా ప్రతిపాదించింది. నగరాల్లో విపరీతంగా వాహనాల సంఖ్య పెరగడంతోపాటు ఇతర వాహనాలకు ఆటంకంగా వేగంగా ప్రయాణించడం, కెపాసిటీకి మించి ప్రయాణించడం వలన రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నది. ప్రత్యేకంగా చిన్న పిల్లలతో వెళ్లే ద్విచక్రవాహనాలు, ఆటోల వల్ల ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతూ, ప్రమాదాలకు కారణంగా నిలుస్తున్నాయి. వీటిని నివారించే ఉద్దేశంతో రోడ్డు రవాణాశాఖ కొత్త విధానాలను ప్రతిపాదించింది. చిన్నపిల్లలు వాహనంలో ఉంటే రెట్టింపు జరిమానా ఎందుకు విధిస్తున్నారు? పిల్లల భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగితే చిన్నపిల్లలు అత్యధికంగా ప్రభావితమవుతారు. అందువల్లే ట్రాఫిక్ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది-ఇలా చేస్తే డ్రైవర్లు మరింత జాగ్రత్తగా ఉండాలని ఉద్దేశం. చిన్నపిల్లలు ఉన్నప్పుడు ఏ నిబంధనలు ముఖ్యంగా పాటించాలి? కారులో సీటుబెల్ట్ వాడాలి ద్విచక్రవాహనంపై చిన్నపిల్లలకు హెల్మెట్ ఉండాలి. స్పీడ్ లిమిట్ కంటే వేగంగా నడపకూడదు ట్రాఫిక్ సిగ్నల్ ఉల్లంఘించకూడదు డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడకూడదు.

# అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం



.రాక్ ఫిల్! ఎర్త్ డ్యామ్?
.జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్
నిపుణుల కమిటీ సిఫారసు
.అన్నమయ్య ప్రాజెక్టు
భద్రతపై మరోసారి మదింపు

**జూలై21, రాజంపేట:** నదీ గర్భంలో ఏనుగులు దూరే అంతటి సొరంగాలు ప్రాజెక్టు నిర్మాణానికి ఇది పెద్ద అవరోధం. దేశ విదేశాల నుంచి ఎందరో నిపుణులు వచ్చారు. అమెరికా నుంచి ఓ ఇంజనీరింగ్ నిపుణుడు కూడ ఈ ప్రాజెక్టును సందర్శించారు. అందరూ నిపుణులు పరిశీలించిన తర్వాతే సుమారు 52ఏళ్ల క్రితం ప్రాణం పోసుకున్న కడప జిల్లా రాజంపేట మండలంలో చెయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టును ఎలాంటి సమస్య లేకుండా 1999నాటికి కేవలం 50కోట్ల వ్యయంతో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి చేశారు. ఆసియా ఖండంలోనే ఎర్త్ డ్యాంలో గ్యాలరీ ఉన్న ఏకైక ప్రాజెక్ట్ ఇదే అలాంటి ప్రాజెక్టు పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ చేయాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. గత వైఎస్సార్సీ సర్కార్ హయాంలో పోలవరం ప్రాజెక్టు డయా ఫ్రం వాల్ దెబ్బతినడంతో ఇదే విధంగా జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ చేసినట్లుగానే ఇక్కడ కూడ అదే విధానాన్ని అమలు చేయడానికి అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నిపుణుల కమిటీలో సభ్యునిగా వచ్చిన పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ రమేష్కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాక్ ఫిల్! ఎర్త్ డ్యామ్? అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి జియోఫిజికల్ ఇన్వెస్టిగేషన్ అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిపుణుల కమిటీ త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న నేపథ్యంలో'వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది. ఉమ్మడి కడప జిల్లాలో చెయ్యేరు నదిపై అన్నమయ్య ప్రాజెక్టును 2.24 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించారు. ఈ ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం నాటి డిజైన్ ప్రకారం 1.85 లక్షలు. అయితే అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయినప్పుడు 2021 నవంబర్ 19న చెయ్యేరు నదికి భారీ వరదలు వచ్చినప్పుడు వచ్చిన ఇన్ 4నుంచి5 లక్షలు అని అధికారులు చెబుతున్నారు. 2003లో కూడ ఒక ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడం, 2019లో కూడ ఇలాంటి ఘటనే చోటు చేసుకోవడం. 2021లో ఏకంగా అధికారుల నిరక్ష్యమో, ప్రకృతి వైపరిత్యమో తెలియదు కానీ ఏకంగా ఎర్త్ డ్యామే కొట్టుకుపోయింది. ఈ వరుస ఘటనల నేపథ్యంలో మరోసారి ఈ ప్రాజెక్టుకు ఇలాంటి ఉపద్రవం రాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. నదీ గర్భ సొరంగాలు - ప్రారంభంలో గుర్తించి మారిన డిజైన్, కానీ ముప్పు ఎలా తప్పలేకపోయింది?" నిపుణుల కమిటీలో పోలవరం చీఫ్ ఇంజనీర్ (కేంద్ర జలసంఘం నిపుణుడు) రమేష్ కుమార్, విశ్రాంత హైడ్రోమెకానికల్ ఎక్స్పర్ట్ కే. సత్యనారాయణ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఎం. రాజుతో పాటు సెంట్రల్ డిజైన్స్ >>2

## ముగ్గు పోయని ఇళ్లు రద్దు ఆగస్టు 1 వరకు అవకాశం

>> కల్పిస్తారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించిన మంత్రి.కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడానికి కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు.ఈ పథకంలో దళితులు,ఆదివాసీలు,అల్పసంఖ్యాకులు,బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా చూస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడానికి ఈ సంవత్సరం జనవరి 16 నుంచి 25 వరకు సర్వే నిర్వహించారు.ఈ సర్వే ద్వారా అర్హత కలిగిన వారి వివరాలను ధృవీకరించి, జనవరి 26 నుంచి మార్పులను అమలు చేశారు.లబ్దిదారులు తమ అర్హతను ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా ఆధార్ నంబర్,మొబైల్ నంబర్,రేషన్కార్డ్ నంబర్ లేదా అప్లికేషన్ నంబర్ ఉపయోగించి తనిఖీ చేసుకోవచ్చు.

## తెలంగాణ రైజింగ్2047.రాష్ట్రం అందరినీ ఆహ్వానిస్తోంది : సీఎం

>> భాషపై ఆధారపడి ఉండదని, ఆర్థిక అభివృద్దే అవసరమని సిఎం రేవంత్రెడ్డి అర్థం చేసుకున్నారని ట్విట్లో పేర్కొన్నారు. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు. మొదట అంకిత్ కుమార్ అవస్థ యూజర్కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, హైదరాబాద్ ఎల్లప్పుడూ దేశమే కాదు ప్రపంచంలోని ప్రతి ప్రాంతం నుంచి వచ్చిన ప్రజలందరినీ స్వాగతించడానికి సిద్ధంగా ఉందని సిఎం పేర్కొన్నారు. సిఎం రేవంత్రెడ్డి ట్వీట్పై నెటిజన్లు ప్రశంసించారు.

## మేటి ఐటి కేంద్రగా విశాఖ

>>ఉద్యోగాలు ఈదిశగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు లోకేష్ చెప్పారు.ఇందులో భాగంగా అనంతపురంలో కియాను ఏర్పాటు చేయగా, కర్నూలులో రిన్యూవబుల్ ఎనర్జీసంస్థలు,కడప,చిత్తూరులో ఎలక్ట్రానిక్ తయరీ సంస్థలు వచ్చాయన్నారు.నెల్లూరుకు ఎల్జీతో డైకిన్ సంస్థ ఏర్పాటు కానుందని తెలిపారు.ఆసియాలోనే మొదటి 156 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు కానుందన్నారు.ఉత్తరాంధ్రలో దేశంలోనే అతిపెద్దదైన ఆర్సెల్ మిత్తల్ స్టీలు కంపెనీ ఏర్పాటు కానుందని,దీనికితోడు ఔషధపరిశ్రమలు వస్తాయని, గోదావరి జిల్లాల్లో ఆక్వాను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.ఇదీ రీతిలో రాష్ట్రం మొత్తం అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందన్నారు.తాను పాదయాత్ర చేస్తున్నప్పుడు మద్యం కారణంగా భర్తను కోల్పోయి బడ్డీకొట్టు నడుపుతూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్న మహిళను ప్రభుత్వం నుండి ఎమి కావాలని అడిగితే చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించమని కోరిందని, దీంతో తాను ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఆదిశగా ప్రయత్నాలు చేయటంతో ఇప్పటికే 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా యంఒయులు కుదుర్చుకోవటం జరిగిందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందంటే ముందుచూపు ఉన్న చంద్రబాబు వల్లే సాధ్యమైందన్నారు.ఆయన 20 ముందు ఏంజరుగబోతుందో,అప్పటి అవసరాలు ఏమిటో ఇప్పుడే ఆలోచించి అడుగులువేస్తారని ప్రశంసించారు.

## అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణాం

>> ఆర్గనైజేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, కడప జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీరామ చంద్రమూర్తి ఈనెల 13న అన్నమయ్య ప్రాజెక్టును క్షున్నంగా పరిశీలించారు. ఇకపోతే అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం సంధర్భంగా నదీ గర్భంలో సొరంగాలు(క్యావిటీస్) బయటపడ్డాయి. చెయ్యేరు నదిలో ఎడమ వైపు కొండ ప్రక్కనే రెండు గేట్లను కుడివైపు కొండ ప్రక్కనే మూడు గేట్లను నిర్మించాలని అప్పటికే సిద్ధం అయిన డిజైన్లను పరిశీలించారు. అప్పుడే బయటపడిన సొరంగాలతో ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకున్నారు. ఎడమవైపునే 5గేట్లను ఏర్పాటుచేసి స్పిల్వే నిర్మించారు. 476మీటర్ల పొడవునా కుడివైపు కొండ వరకు ఎర్త్ డ్యాం నిర్మించారు. ఎర్త్ డ్యాం నిర్మాణానికి ముందే నీరు లీకేజ్ కాకుండా సొరంగాలలోకి డ్రిల్లింగ్, గ్రౌటింగ్ పద్దతిలో కొన్ని వందల టన్నుల లిక్విడ్ సీమెంట్ను చొప్పించారు. డయాఫ్రం వాల్ను నిర్మించారు. ఎర్త్ డ్యాంలో గ్యాలరీ నిర్మాణం తర్వాత కేంద్ర జలసంఘం ఆదేశించిన మేరకు అబ్జర్వేషన్ పీరియడ్లో ఎక్కడ నీరు లీకేజీ కాలేదు. దీంతో నదీ గర్భంలో చేసిన డ్రిల్లింగ్, గ్రౌటింగ్ సక్సెస్ అయినట్లు భావించి క్రమేణా నీటి నిల్వను చేపట్టారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం మేరకు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేసిన తర్వాత కూడ ఎలాంటి లీకేజీ కనిపించలేదు. దీంతో ఇంజనీర్లు ఊపిరి పీల్చుకున్నారు. అలాంటి ప్రాజెక్టుకు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయి గండం వచ్చి పడింది.చెయ్యేరు గర్భంలో ఇసుక 40 మీటర్ల లోతు - కాంక్రీట్ డ్యాం అవకాశాలు తగ్గేనా?"అసలు ప్రాజెక్టు పునర్నిర్మించాలంలే మరళా ఎర్త్ డ్యాం (మట్టి కట్ట) నిర్మించాలా లేక రాక్ ఫిల్ డ్యాం కట్టాలా అదీ కాదంటే పూర్తిగా కాంక్రీట్ డ్యాం కట్టాలా అన్నది ఇంజనీర్ల ముందున్న ప్రత్నామ్యాయాలు. కాంక్రీట్ డ్యాం నిర్మించేందుకే గత ఏడాది ఇంజనీర్లు అంచనాలు రూపొందించి 787 కోట్ల వ్యయంతో టెండర్లు పూర్తి చేశారు. ప్రాజెక్టు ఇంజనీర్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 2డిజైన్లను సిద్ధం చేసి పంపింది. ఇక డిజైన్ ప్రకారం ప్రస్తుతం ఉన్న 5గేట్లకు తోడు మరో 16గేట్లు ఏర్పాటుచేసి కాంక్రీట్ డ్యాం నిర్మించాలని ప్రతిపాదనలు పంపారు. మరొక డిజైన్ ప్రకారం రాక్ ఫిల్ డ్యాం నిర్మించి కుడివైపున ఉన్న కొండ ప్రక్కన అవసరం అయిన గేట్లను ఏర్పాటుచేయాలని డిజైన్ సిద్ధం చేశారు. తాజాగా నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా నదీ గర్భంలో ఉన్న భౌతిక పరిస్థితిని తెలుసుకోవాల్సి ఉంది. నదీ గర్భంలో డయా ఫ్రం వాల్ను 45మీటర్ల ఎత్తున నిర్మించి ఉన్నారు. ఈ కట్టడాల భౌతిక పరిస్థితి తెలుసుకునేందుకే జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్ ను చేయనున్నారు. ఇకపోతే కాంక్రీట్ డ్యాం నిర్మాణం ఇసుక సుమారు 40మీటర్ల లోతు వరకు నదీ గర్భంలో ఉన్న నేపథ్యంలో నిపుణులు అంగీకరించే అవకాశాలు తక్కువే. ఇసుక ఎక్కువగా ఉన్న ఏ నదిలో అయినా ఎర్త్ డ్యాంను లేదా రాక్ ఫిల్ డ్యాంనే నిర్మించేందుకు సిఫార్స్ చేస్తారు.ఈ పరిస్థితిని పరిశీలిస్తే చెయ్యేరు నదిలో ఇసుక40మీటర్ల లోతు వరకు నిక్షిప్తమై ఉండటం,సొరంగాలు కూడ ఉన్నందువల్ల కాంక్రీట్ డ్యాం నిర్మాణం అనుమానమే.ఎందుకంటే ఇప్పటికే ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం సమయంలో కుడి వైపు 3గేట్లు నిర్మించి,ఎడమవైపు 2గేట్లు ఏర్పాటుచేసి మధ్యలో ఎర్త్ డ్యాం నిర్మించాలనే ప్రతిపాదన ఉపసంహరించుకున్న నేపధ్యంలో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ ప్రభుత్వానికి ఎలాంటి సిఫార్సులు చేస్తుందో వేచి చూడాల్సిందే.

## పాతబస్తీలోని అన్ని ఆలయాల్లో అత్యంత వైభవంగా బోనాల ఉత్సవాలు

>> పైనీరు ముత్యాలమ్మ ఆలయంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, మందిరం కమిటి చైర్మన్ ఆనంద్ గుప్తలు అమ్మవారికి పూజలు నిర్వహించారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి మందిరంలో అమ్మ వారికి ప్రభుత్వం తరుపున రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఎమ్మెల్యే దానం నాగేందర్తోపాటు పలువురు మంత్రులు, ఎంపిలు, కార్పొరేటర్లు, అధికా రులు చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. కాగా పాతబస్తీలోని 268 మహంకాళీ ఆలయాలలో ఆదివారం వైభవంగా బోనాలు ఉత్సవాలు జరిగాయి.

## ఉస్మానియావర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇస్రో చైర్మన్ నారాయణన్

>> (ఛాన్సలర్) అయిన గవర్నర్ జిష్ణుదేవవర్మ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహిస్తారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గత రెండేళ్లల్లో వివిధ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి పట్టాలు, బంగారు పతకాలు,స్నాతకోత్సవ పట్టాలు, పరిశోధక డిగ్రీలు అందించనున్నారు.యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సంబంధించి ఇప్పటికే విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలల్లో యూనివర్సిటీలో కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీలు, డిప్లొమాలు, బంగారు పతకాలను స్నాతకోత్సవంలో ప్రధానం చేయనున్నారు. నవంబర్ 1,2023 నుండి ఆగస్టు6,2025 మధ్యకాలంలో పరిశోధక డిగ్రీ(పిహెచ్) పొందిన విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. పట్టా పొందేందుకు అర్హత కలిగిన విద్యార్థులు పట్టాలు పొందేందుకు దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆలస్య రుసుము లేకుండా ఆగస్టు 7 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి యూనివర్సిటీ అవకాశం కల్పించింది. ఆలస్య రుసుముతో ఆగస్టు 12 వరకు అవకాశమిచ్చారు.పూర్తి వివరాలకు ఓయూ వెబ్సైట్లో పొందవచ్చని యూనివర్సిటీ ప్రకటించింది.

## వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్. క్రికెట్ స్టేడియానికి సీఎం ఆమోదం

>> ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించి ఉంది.హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ను రాష్ట్రానికి రెండో రాజధాని చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మామునూరు ఎయిర్పోర్ట్, అండర్గ్రౌండ్ డ్రెయినేజీ తదితర పథకాల కోసం ఇప్పటికే సుమారు రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించింది ప్రభుత్వం. తాజాగా ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని ఆయన నివాసంలో సీఎం రేవంత్రెడ్డిని ఎమ్మెల్యేలు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కావాలని కోరడంతో గ్రిన్ సిగ్నల్ ఇచ్చారు.రాష్ట్రస్థాయిలో పతకాలు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల సమీపంలోని 50 ఎకరాలు అనువుగా ఉంటుందని సీఎం రేవంత్కు ఎమ్మెల్యేలు వివరించారు. ఉమ్మడి వరంగల్ నుంచి అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడా దిగ్గజాలు ఉన్నారని, అందులో ద్రోణాచార్య, అర్జున అవార్డులు అందుకున్న వారు ఉన్నారని సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం హనుమకొండలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉంది. ఇక్కడ అనేక మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారని వివరించారు.స్పోర్ట్స్ స్కూల్ వరంగల్లో స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం నగరానికి మణిహారంగా నిలుస్తాయని సీఎం రేవంత్రెడ్డికి ఎమ్మెల్యేలు తెలిపారు.ఎమ్మెల్యేల వినతిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్రెడ్డి తెలిపారు. ఈమేరకు స్పోర్ట్స్ స్కూల్,స్టేడియం నిర్మాణాలకు కావాల్సిన ప్రతిపాదనలు పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని సంబంధిత శాఖ సెక్రటరీకి ఫోన్ చేసి ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా, త్వరలోనే ఆరెండింటినీ మంజూరు చేస్తానని సీఎం రేవంత్రెడ్డి హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు.

# దేశంలోనే మొదటిసారి కేరళలో రోబో టీచర్



**జూలై21,విజయవాడ:** తిరువనంతపురం:ఆధునిక టెక్నాలజీలో కేరళ మరింత ముందడుగేసింది. కేరళ విద్యా శాఖ ఈ విభాగంలో అగ్రగామిగా నిలిచింది.దేశంలో మొట్టమొదటి కృత్రిమ మేథ అంటే ఎఐ టీచర్ ఐరిస్ను స్కూలు తరగతుల్లో ప్రవేశపెట్టింది.ఎఐ తొలిటీచర్ను విజయవంతంగా ప్రవేశ పెట్టిన తొలిరాష్ట్రంగా కేరళ రికార్డు నమోదు చేసింది. మేకర్లా ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఎఐ రోబో ఐరిస్ను రూపొందించింది. విద్యారంగంలో కృత్రిమ మేధస్సును ప్రవేశపెట్టడమే ఈ రోబో క్లాసుల లక్ష్యమని విద్యా శాఖ ప్రకటించింది.పాఠశాలలో ఐరిస్ రోబో తిరువనంతపురంలోని కెటిసిటి మాధ్యమిక పాఠశాలలో ఈ ఐరిస్ రోబోను ఆవిష్కరించారు. విద్యార్థులకు అభ్యాసన శక్తి మరింత పెంపొందించేదిశగా ఈ ఎఐ రోబో పనిచేస్తుందని ఉపాధ్యాయులు చెప్పారు.ఐరిస్తో తాము విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామని మేకర్స్ ల్యాబక్ విడియో విడుదల చేసింది.ఇదే విడియోలో ఐరిస్ చర్చాగోష్టి సామర్థ్యాలను కూడా చూపించారు.ఐరిస్ రోబో ప్రతి ఒక్క విద్యార్థితో కరచాలనం చేయడం నుంచి వారు అడిగిన సందేహాలను కూడా నివృత్తి చేసింది.అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రాజెక్టును గతంలో నీతి ఆయోగ్ కార్యాచరణకు తెచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోనే కెటిసిటి విద్యాసంస్థ ఐరిస్ రోబోను రూపొందించి ఆవిష్కరించింది. సంక్లిష్ట ప్రశ్నలకు సైతం పరిష్కారాలిస్తోంది.మూడు భాషల్లో స్పంది స్తున్న ఐరిస్ ప్రతి ఒక్క విద్యార్థికి ప్రత్యేక అభ్యాస శిక్షణ కూడా ఇస్తుంది.వాయిస్ అసిస్టెన్స్,ఇంటరాక్టివ్ లెర్నింగ్ మాడ్యూల్స్ వంటి వాటితో తరగతి గదులకు అమూల్యమైన ఆస్తిగా భావించేటట్లు రూపొందించారు. రోబో కంటే ఐరిస్ ఎక్కువేనని మేకర్లాల్యాబ్స్ చెపుతోంది. విద్యారంగ వాతావరణానికి అనుగుణంగానే ముఖాముఖి వాయిస్ అసిస్టెంట్ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. రోబోటిక్స్, జెనరేటివ్ ఐఎ టెక్నాలజీస్తో ఈ ఐరిస్ను రూపొందించినట్లు వెల్లడించింది. ఐరిస్ నిరంతరాయంగా తన పరితీరును ప్రదర్శిచడంతో స్కూలు యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. ఇంటెల్ ప్రాసెసర్,డెడికేటర్ కోప్రాసెసర్లతో ఉన్న ఈ రోబో ఉత్కంఠభరితమైన అభ్యాస అనుబవాలను నేర్పిస్తుందని మేకర్ల్యాబ్స్ వెల్లడించింది.

# 50 ప్రైవేటు డిగ్రీ కాలేజీల మూసివేత?

**జూలై21,హైదరాబాద్:**రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 50 కాలేజీలకి పైగా మూతపడనున్నాయి. ఆయా కాలేజీల్లో ఈ ఏడాది డిగ్రీ మొదటి సంవత్సరంలో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదు.ఈ ఏడాది కాదు, గత ఏడాది కూడా ఈ కాలేజీల్లో ఒక్క సీటు కూడా భర్తీ కానట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రతి ఏడాది డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) పేరుతో అడ్మిషన్ల ప్రక్రియను చేపడుతున్నారు.గత తొమ్మిదేళ్లగా డిగ్రీ అడ్మిషన్లను దోస్త్ ద్వారానే చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఏ కాలేజీలో ఎన్ని సీట్లు భర్తీ అయ్యాయనే విషయాన్ని దోస్త్అధికారులు వెల్లడిస్తున్నారు.కాలేజీల స్లైడింగ్కి ఈ ఏడాది కూడా 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దోస్త్ 2025 ద్వారా అడ్మిషన్లను చేపట్టారు. మొత్తం మూడు విడతల్లో సీట్ల కేటాయింపును చేపట్టడమే కాకుండా చివరిగా ఇంట్రా కాలేజీల స్లైడింగ్కి అవకాశం కల్పించారు.మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేపట్టిన తరువాత విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టింగ్ చేశారు. విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టింగ్ చేసిన తరువాత అడ్మిషన్ల ప్రక్రియను పరిశీలించిన అధికారులు, రాష్ట్రంలోని 64 డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని ప్రకటించారు. వాటిలో 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉండగా, ఒక్కటి మాత్రం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉంది.అధికారిక లెక్కలు మొత్తం 64 డిగ్రీ కాలేజీల్లో 20,260 సీట్లు ఉన్నాయి. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఈ ఏడాది ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. వీటిలో సుమారు 50కి పైగా డిగ్రీ కాలేజీల్లో గత ఏడాది కూడా అడ్మిషన్లు జరగలేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఈ 50కిపైగా ప్రైవేటు డిగ్రీ కాలేజీ ల ను మూసివేసేందుకు కాలేజీ యాజమాన్యాలు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాది అడ్మిషన్లు జరగకపోవడం, ఈ ఏడాది అడ్మిషన్లు రాకపోవడంతో 2022-23లో చేరిన విద్యార్థులు ఈ ఏడాదితో డిగ్రీ పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది నుంచి కాలేజీలను మూసివేయాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.అడ్మిషన్ల ప్రక్రియ 2014 నుంచి రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల మూసివేత కొనసాగుతూనే ఉంది. 2014లో సుమారు 1100 వరకు ఉన్న కాలేజీలు మూతపడుతూ వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 900కి పడిపోయాయి. గత ఏడాది, ఈ ఏడాది అడ్మిషన్లు రాని కాలేజీలు మూతపడనున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న 676 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు కొనసాగుతుండగా వాటిలో సుమారు 3లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. 3 లక్షల సీట్లలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యే సరికి సుమారు 80వేల అడ్మిషన్లు పూర్తయినట్టు అధికారులు, ప్రకటించిన లెక్కలనుబట్టి తెలు స్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు 957 ఉన్నాయని వాటిలో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 1,41,590 సీట్లు భర్తీ అయినట్టు దోస్త్ అధికారులు ప్రకటించారు.




# రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు

**జూలై21,హైదరాబాద్:**రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంటల ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంతా ల్లో యూనిట్లను విస్తరించేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేవారికి రుణ సదుపాయం



కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. సీజీటీ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఒక్కో ఆగ్రో యూనిటక్కు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సమృద్ధిగా లభించే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. రెండేండ్లలో వీటిని నిర్మించేలా ప్లాన్ చేస్తున్నారు. ఆయా జిల్లాల్లో పంటల ఆధారంగా ఆగ్రో పరిశ్రమ స్థాపనకు ఆఫీసర్లు ప్రతిపాదనలు రెడీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,500 ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లునిర్వహణతోపాటు ఉత్పత్తుల ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది సెమీఅరిడ్ ట్రాపిక్స్) సాంకేతిక సహకారంతో యూనిట్లు ఏర్పాటు చేయనున్నది. ఆగ్రో ప్రాసెసింగ్యూనిట్ల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన ఫైల్ సీఎం రేవంత్ రెడ్డి చెంతకు చేరింది. అక్కడి నుంచి అనుమతులు రాగానే యూనిట్ల ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణతోపాటు ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ తదితర కార్యకలాపాలను నిర్వహించనుంది. ఇక్రిశాట్ సాంకేతిక సహకారంతో యూనిట్ల ఏర్పాటు, ఆధునిక ప్రాసెసింగ్ టెక్నాలజీ,నాణ్యత, ఉత్పత్తులు తదితర అంశాలపై ట్రైనింగ్ ఇవ్వనున్నారు.


# మహిళలకు మరో తీపికబురు

**జూలై21,**హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్ సవరణ బిల్లు 2025 ను తీసుకురానుంది.దీని ద్వారా భూముల ధరలు సవరించబడతాయి. మహిళలకు స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక తగ్గింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆస్తి విలువలో 6 స్టాంప్ వ్యాటీగా విధించే అవకాశం ఉంది.రిజిస్ట్రేషన్ ఛార్జీలు5, బదిలీ సుంకం 1.5 గా ఉండనున్నాయి.ఈ నిర్ణయం మహిళా సాధికారతకు,రియల్ ఎస్టేట్ పారదర్శకతకు దోహదపడుతుందని భావిస్తున్నారు.త్వరలో కొత్త స్టాంప్ సవరణ బిల్లు2025 తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని జామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకుంది.వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో త్వరలో కొత్త స్టాంప్ సవరణ బిల్లు 2025ను తీసుకురానున్నట్లు ప్రకటించింది.ఈ బిల్లులో భాగంగా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని నిర్ణయించారు.దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు.ఈ నిర్ణయాల మధ్య,మహిళలకు ప్రత్యేకంగా స్టాంప్ డ్యూటీలో తగ్గింపు ఇవ్వాలని ప్రభుత్వం ఒక సంచలనాత్మక తీర్మానం చేసింది. ఇది మహిళా సాధికారతకు, వారి ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని భావిస్తున్నారు. కొత్త స్టాంప్ సవరణ బిల్లు 2025 అమల్లోకి వస్తే స్టాంపు డ్యూటీ ఆస్తి విలువలో 6 శాతంగా విధించే అవకాశం ఉంది.ఈ మొత్తంలో చేర్చబడతాయి.ఆస్తి విలువలో 0.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జ్ ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలో ఆస్తి విలువలో 0.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జ్ లు వసూలు చేయ




నున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఆస్తి ఇతరుల పేరిట బదిలీ చేసినప్పుడు, ఆస్తి విలువలో 1.5 శాతం బదిలీ సుంకం చెల్లించేలా చట్టంలో పొందుపరచ నున్నారు.ఈ మార్పులు రియల్ ఎస్టేట్ రంగానికి, సాధారణ ప్రజలకు స్పష్టతను, స్థిరత్వాన్ని ఇస్తాయని అంచనా.ఈ నూతన విధానం ద్వారా మహిళలకు స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక రాయితీ లభించడం ఒక విప్లవాత్మక చర్యగా భావించవచ్చు.ఇది మహిళలు ఆస్తులను తమ పేరు మీద రిజిస్టర్ చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది.తద్వారా వారికి ఆర్థికభద్రతను, ల్యాండ్ రిజిస్ట్రేషన్లలో స్టాంప్ డ్యూటీ తగ్గింపు కొత్త చట్టసవరణ తర్వాతే అంటున్న అధికారులు రిజిస్ట్రేషన్, బదలీ ఛార్జీలు కూడా సామాజిక గుర్తింపును అందిస్తుంది.కుటుంబంలో మహిళల ప్రాధాన్యతను పెంచడంతో పాటు,వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్షాయానికి ఇది అద్దం పడుతుంది.ఈ బిల్లు ద్వారా భూముల విలువలు వాస్తవ మార్కెట్కు దగ్గరగా వస్తాయి.ఇది రియల్ ఎస్టేట్ లావాదేవీలలో పారదర్శకతను పెంచు తుంది. అలాగే.ప్రభుత్వానికి కూడా గణనీయమైన రెవెన్యూ సమకూరుతుంది.ఈ సంస్కరణలు తెలంగాణలో మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తాయి. అయితే ఇది చట్ట సవరణ తర్వాతే కుదురుతుందని అధికారులు చెబుతున్నారు.అంతే కాకుండా ఇది దీర్ఘకాలికంగా సానుకూల ప్రభావాలను చూపుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణకు రూ.100 కోట్లు విడుదల



**జూలై21,**హైదరాబాద్:దేశవ్యాప్తంగా రుతుపవనాల కారణంగా విస్తృతంగా వర్షాలు పడుతున్నప్పటికీ తెలంగాణ లోని పలు జిల్లాల్లో మాత్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతి సంవత్సరం కంటే ఈ ఏడాది ముందుగానే రుతుపవనాలు రాష్ట్రంలోకి వచ్చినప్పటికి వర్షాలు మాత్రం ఊహించిన స్థాయిలో పడలేదు. దీంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్ర వర్షాభావం ఏర్పడింది.ఈ నేపథ్యంలో దేశంలో తీవ్ర వర్షాభావం ఎదుర్కొంటున్న జిల్లాలను గుర్తించాలని ఆదేశించింది. ఈ మేరకు అధికారులు రిపోర్టు తయారు చేసి కేంద్రానికి పంపారు. అందులో తెలంగాణ రాష్ట్రంలోని మూడు జిల్లాలు తీవ్రవర్షాభావం ఎదుర్కొంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకుగాను కేంద్రం మహబూబ్నగర్, నాగర్కర్నూల్, నారాయణపేట జిల్లాలకు రూ. 100 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ఉపయోగించనుంది.అయితే కేంద్ర విడుదల చేసిన రూ.100 కోట్ల నిధులకు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.50 కోట్లను ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది.

## అరటి చిప్స్



కావలసినవి:
కూర అరటి కాయలు పెద్దవి-2,ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, నూనె-వేయించడానికి సరిపడా

తయారీ విధానం:
ముందుగా కూర అరటి కాయలను తొక్క తీసి, గుండ్రంగా ముక్కలు కొయాలి. చేతులకు నూనె రాసుకుంటే మంచిది. లేదంటే నల్లగా అవుతాయి.ముక్కల్లో 4 కప్పుల నీళ్ల, ఉప్పు,పసుపు వేసి, రెండు మూడు నిమిషాలు అలా ఉంచాలి. ముక్కలకు పసుపు, ఉప్పు పట్టిన తర్వాత నీళ్లను పడకట్టేయాలి. వీటిని కాగుతున్న నూనెలో వేయించి టిష్యూ పేపర్ మీద వేస్తే అదనంగా ఉన్న నూనెను పీల్చేసుకుంటాయి.ఈ టేస్టీ బనానా చిప్స్ గాలి చొరబడని డబ్బాలో భద్రంచేస్తే నెల రోజులు నిలవ వుంటాయి.



# అంగరంగవైభవంగా లాల్ దర్వాజ మహంకాళి బోనాలు వేడుకలు



**హైదరాబాద్ :** రాజకీయ ప్రముఖులతో పాటు అధికారులు, వేలాది మంది భక్తులు అమ్మ వారికి పూజలు నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీర్వచనాల కోసం బోనాలు సమర్పించారు. అమ్మ వారికి భక్తి శ్రద్దలతో నైవేద్యం పెట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు. లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారి దర్శన కోసం వేలాది మంది భక్తులు తరలి రావటంతో మందిరం పరిసర ప్రాంతాలు కిక్కిరిసాయి. సింహవాహిని మహంకాళి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రాష్ట్ర మంత్రులు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, టిపిసిసి అధ్యక్షులు ఎం.మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి. ఎంపిలు డి.కె. అరుణ, చామ కిరణ్కుమార్రెడ్డి, ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కవిత, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, మాజీ ఎంపిలు అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజా సింగ్, రాజాకూర్, బిజెపి నాయకులు వీరేందర్ గౌడ్తో పాటు పలువురు ప్రముఖులు లాల్దదర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారికి పూజలు నిర్వహించారు. అత్యంత వైభవంగా బోనాలు సందర్భంగా పాతబస్తీలో దక్షిణ మం డలం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పాతబస్తీలో చారిత్రాత్మక లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళీ బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. పోతరాజుల నృత్యాలు, పలు రకాల వేషధారణాలు, డప్పుల చప్పుళ్లతో లాల్ దర్వాజ ఆలయం ప్రాంగణం శోభా యమానంగా కనిపించింది. ఉత్సవాలను తిలకించటానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ శాఖలకు చెందిన అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్నిఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అన్నిఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రభుత్వం తరుపున లాల్ దర్వాజచేశారు. నేడు రంగం లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి అమ్మ వారి బోనాల ఉత్సవాల రెండవ రోజైన 21వ తేదీ సోమవారం రంగం జరగనున్నది. అమ్మ వారి భక్తురాలు భవిష్యవాణి వినిపించ నున్నారు. అనంతరం అమ్మ వారిఘటం ఊరే గింపు అత్యంత వైభవంగా ప్రారంభమవుతుంది.

## కొన్ని పనుల్లో మానవ మేధస్సు అవసరం : బిల్ గేట్స్

**ఇప్పటి డిజిటల్ యుగంలో,** ప్రతి ఒక్కరికీ ఒక ప్రశ్న తప్పకుండా తలెత్తుతుంది. నా ఉద్యోగం భవిష్యత్తులో ఏఐ వల్ల మాయం అయిపోతుందా?" ఈ ఆందోళనకు సంబంధించి మైక్రోసాఫ్ట్సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆయన మాట్లాడుతూ, కొన్ని వృత్తులు ఏ స్థాయిలో కూడా ఏఐ ప్రవర్తన వల్ల పూర్తిగా ప్రభావితమయ్యే అవకాశాలు తక్కువగానే ఉంటాయని స్పష్టం చేశారు బిల్ గేట్స్ అభిప్రాయం ప్రకారం, మొదటిగా, కోడర్లు అంటే ప్రోగ్రామర్లు వీరి పనిని తాత్కాలికంగా ఏఐ చేయగలిగినా, అసలైన సాంకేతిక దృష్టి, యూజర్ అవసరాలను అర్థం చేసుకుని సొల్యూషన్స్ తయారు చేయడం, డిజైన్ మెరుగుదల వంటి ముఖ్యమైన పనుల్లో మానవ మేధస్సు లేకపోతే అసలు పని జరగదు. ఎప్పటికీ మనుషుల పర్యవేక్షణ అవసరమే రెండవది ఎనర్జీ రంగం న్యూక్లియర్ ఎనర్జీ నుంచి రిన్యూవబుల్ సోర్స్ వరకు అన్నీ చాలా నాజూకుగా పనిచేస్తాయి. ఈ రంగంలో ఓ చిన్న తప్పు చాలా పెద్ద నష్టాన్ని తీసుకురావచ్చు. అందుకే ఈ రంగంలో ఎప్పటికీ మనుషుల పర్యవేక్షణ అవసరమే. మూడవది బయాలజీ, జీవశాస్త్ర పరిశోధనలు. ఇవి కేవలం డేటాతో జరగవు. జీవ వ్యవస్థలపై లోతైన అవగాహన, ప్రయోగాత్మక ఆలోచనలు, అసాధారణ దృష్టికోణాలు ఇవన్నీ మానవ మేధస్సుకు మాత్రమే సాధ్యమవుతాయి. ఈ మూడు రంగాలవారి పనితనం, ఆలోచనా సరళి, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అన్నీ కలిసి ఒక విలక్షణతను కలిగిస్తాయి. అది ఆర్టిఫికల్ ఇంటెలిజెంట్ టూల్తో పోల్చలేము.

# జిమ్‌లో గాయపడ్డ నితీశ్ కుమార్ రెడ్డి

**ఇంగ్లండ్ తో :** జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత్‌కు శుభం కంటే దుర్వార్తే ఎక్కువగా ఎదురవుతోంది. తాజాగా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి



గాయంతో సిరీస్‌కు దూరమయ్యాడు. జిమ్‌లో వ్యాయామం చేస్తూ అతడికి మోకాలికి గాయం అయిందని సమాచారం. స్కాన్ చేసిన అనంతరం అతడి లిగమెంట్ దెబ్బతిన్నట్టు తేలింది. నిశీశివి క్రిక్ఇన్ఫో తెలిపిన వివరాల ప్రకారం, ఈ గాయంతో మిగిలిన రెండు టెస్టులకు అతడు అందుబాటులో ఉండడని తేలింది. టీమిండియా ఆటగాళ్లతో పాటు నితీశ్ కుమార్ కూడా మాంచెస్టర్‌కు వెళ్లినప్పటికీ, ఆదివారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో మాత్రం పాల్గొలేకపోయాడు. దీంతో అతని గాయం తీవ్రంగా ఉండొచ్చని అర్థమవుతోంది. ఆకాశ్ దీప్ కూడా గాయం బారినే! నితీశ్ ఒక్కరే కాదు, రెండో టెస్టులో ఆకట్టుకున్న పేసర్ ఆకాశ్ దీప్ కూడా గాయంతో బాధపడుతున్నాడని వినిపిస్తోంది. అయితే ఇప్పటి వరకు బీసీసీఐ ఈ విషయంపై ఎటువంటి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. నితీశ్ గాయం వల్ల శార్దూల్ ఠాకూర్‌కు తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదటి టెస్టులో శార్దూల్ అంతగా ప్రభావితం చేయలేకపోవడంతోనే అతని స్థానంలో నితీశ్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు శార్దూల్‌కు మళ్లీ అవకాశం దక్కేలా ఉంది.

# గాజాపై ఇజ్రాయెల్ దాడి.. 85మంది మృతి

**ఇజ్రాయెల్ :** హామాస్ల మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే గాజాప్రాంత మంతా అతలాకుతలమై పోయింది. అక్కడి ప్రజల జీవన విధానం కడుదయనీయంగా మారింది. ప్రపంచదేశాలు, ఐక్యరాజ్యసమితి నిత్యంఖండిస్తున్నా ఇజ్రాయెల్ నేత నేతన్యాహు మాత్రం తన మొండివైఖరి నివిడనాడడం లేదు. తాజాగా ఇజ్రాయెల్ సైనికులు ఆహారం కోసం వేసి చూస్తున్న గాజా పాలస్తీనియన్లపై భీకరదాడికి పాల్పడ్డారు. ఈ దాడుల్లో 85 మంది మృతి చెందారు. జికింమీదుగా ఉత్తర గాజాలోకి వెళ్లే ఆహార ట్రక్కుల కోసం ఎదురుచూస్తున్న వారిపై దాడి చేశారు. గాయపడిన వారిలో 150 మంది పరిస్థితి విషమంగా ఉంది 85 మంది మృతి చెందడంతో పాటు 150మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో పలువురి ఆరోగ్యం విషమంగా ఉంది. ఇజ్రాయెల్ సైనికు లేజరి పారని ప్రత్యక్షసాక్షులు చెప్పారు. ఈ కాల్పులు గాజాపై దాడులు కొనసాగుతాయి. నెత న్యాహు కాగా గాజాపై తమ దాడులు ఆగవని, తమబందీలను విడుదల చేసేం తవరకు పోరాటం కొనసాగుతూ ఉంటుందని ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహువెల్లడించారు. గాజా పట్ట ణాన్ని పూర్తిగా తమ అధీనంలో తెచ్చు కోవ డమే తమ లక్ష్యమని తెలిపారు. ట్రంప్ రెండు దేశాల మధ్య యుద్ధం ఆపేందుకు చేస్తున్నయత్నాలు ఫలించడం లేదు. ఇజ్రాయెల్ ఇరాన్ల మధ్య యుద్ధం కొనసాగింది. ప్రస్తుతం రెండు దేశాలు కాల్పుల ఒప్పందంలో కొనసాగు తున్నాయి.



## కరుణ్ నాయర్ పై సంజయ్ మంజ్రేకర్ తీవ్ర విమర్శలు.. ఎందుకంటే?

**ఇంగ్లండ్‌తో :** జరుగుతున్న ఐదు టెస్ట్‌ల అండర్సన్‌టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌లో భారత బ్యాటర్ కరుణ్ నాయర్ తీవ్ర విమర్శల పాలయ్యాడు. ఎనిమిదేళ్ల తర్వాత 2025లో టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చిన అతను మూడు టెస్ట్‌లలో ఆరు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 131 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ వైఫల్యం నేపథ్యంలో ప్రముఖ మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆయనపై విమర్శలు గుప్పించారు. నిశీశివి క్రిక్ఇన్ఫోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మంజ్రేకర్ ఇలా అన్నారు.కరుణ్ నాయర్ స్కోర్లు: 0, 20, 31, 26, 40, 14 సగటు 21.83 మాత్రమే. అతని గరిష్ఠ స్కోరు లార్డ్స్ టెస్ట్‌లో వచ్చిన 40 పరుగులు.కరుణ్ నాయర్ బ్యాటింగ్‌లో చాలా లోటుపాట్లు ఉన్నాయి, ఇవి ఈ సిరీస్‌లో బయటపడిపోయాయి. లార్డ్స్‌లో అతను బ్రైడన్ కార్స్ బంతికి లీటీజూ అ య్యాడు. సాయి సుదర్శన్‌ను ఆడించాలని సూచించాడు ఔట్ అయిన తర్వాత అతను వాకౌట్ అయినట్లు కనిపించాడు. ఇది మానసికంగా బలహీనతను సూచిస్తుంది," అని అన్నారు. మరోవైపు తొలి టెస్ట్ మాత్రమే ఆడిన సాయి సుదర్శన్ 0, 31 పరుగులే చేశాడు. దాంతో అతన్ని తప్పించి కరుణ్ నాయర్‌ను మూడో స్థానంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఆడించింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు.అతన్ని పక్కనపెట్టి సాయి సుదర్శన్‌ను ఆడించాలని సూచించాడు."నా అభిప్రాయం ప్రకారం సాయి సుదర్శన్‌ను ఎప్పుడూ మూడో స్థానంలోనే ఆడించాలి. తొలి టెస్ట్ లో అతను త్వరగానే ఔటైనా 30 పరుగులతో మెరుగైన ప్రదర్శనే చేశాడు. ఫ్లాట్ ఫిచ్‌లపై బలహీనమైన ఇంగ్లండ్ బౌలింగ్ అటాక్‌ను ఎదుర్కోవాలంటే, నెంబర్ 3లో యువ ఆటగాడినే ఆడించాలి. కరుణ్ నాయర్‌ను ఎట్టి



పరిస్థితుల్లో మూడో స్థానంలో ఆడించవద్దు. సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే సీనియర్ ఆటగాడైన కరుణ్ నాయర్‌కు మరో అవకాశం ఇవ్వాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావించవచ్చు. కానీ మూడో స్థానంలో మాత్రం సాయి సుదర్శన్ మాత్రమే ఆడాలి,అని సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు.ఐదు టెస్ట్‌ల అండర్సన్‌సచిన్ ట్రోఫీలో 21తో టీమిండియా వెనుకంజలో నిలిచింది. సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే.. బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో మ్యాచ్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. రిషభ్ పంత్‌తో పాటు అర్ష్‌దీప్ సింగ్, ఆకాశ్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో ఇబ్బంది పడుతున్నారు.

## బంగారం ధరలు తగ్గే అవకాశాలున్నాయా?



**బంగారం ధరలు :** ఇటీవల బంగారం ధరలు తగ్గుతున్నాయి మళ్లీ పెరుగుతున్నాయి. కొనుగోలు దారులు బంగారం కొనాలావద్దా,అనే సందిగ్ధంలో కొట్టు మిట్టాడుతున్నారు. అయితే పసిడి ధరలు భవిష్యత్తులో తగ్గితే బాగుంటుందని అనే కులుభావిస్తున్నారు. దీనిపై ఆర్థిక నిపుణులు ఏం అంటున్నారో గమనిద్దాం. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే తగ్గే అవకా శాలు! ప్రపంచ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండి పెట్టుబడి దారులు బంగారాన్ని వదిలి అధిక రిస్క్ కలిగిన ఆస్తులపై దృష్టి సారిస్తే పసిడి ధలు తగ్గుతాయి. స్టాక్ మార్కెట్లు పుంజుకున్న కాలంలో లేదా ఆర్థిక లోటు లేని సమయంలోపెట్టుబడిదారులు పసిడి మీద మోజు చూపరు. తద్వారా ధరలు తగ్గుతాయి. ఇక మరో అంశం ఏంటంటే, అంతర్జాతీయంగా డాలర్ విలువ పెరిగితే ఇతర కరెన్సీలు కలిగిన పెట్టుబడిదారులకు బంగారం ఖరీ దైనవస్తువుగా మారుతుంది. బంగారాన్ని డాల ర్లలో కొనడానికి ఇష్టపడరు తద్వారా కూడా బంగారం ధరలుతగ్గుతాయి. ఆర్బీఐ వడ్డీరేంట్లు మార్పులు ఆర్బీఐ వడ్డీరేట్లు మార్పులు చేసే సమయంలో కూడా బంగారం ధరలు తగ్గుతాయి. అధిక రాబడి కోసంపెట్టుబడి దారులు బంగారాన్ని వదిలేసి బ్యాంక్ డిపా జిట్లు, బాండ్లు వంటివాటిల్లో తమ పెట్టు బడు లను పెడతారు. బంగారాన్ని విక్రయించి వడ్డీ ఇచ్చే ఆస్తులను కొనుగోలు చేయడానికి ఇన్వెస్టర్లు ప్రయత్నిస్తారు. దీంతో బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది. బంగారానికి డిమాండ్ ఎందుకు? బంగారానికి డిమాండ్ రావడానికి భారత్, చైనాలే కారణంగా తెలుస్తోంది. ఎందుకంటే ఈ దేశాలు ఏశుభకార్యానికి అయినా బంగారాన్ని అధికంగా కొనుగోలు చేస్తుంటారు. సామాన్యులకు తక్కువ ధరకు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం పండుగుల సీజన్ తోపాటు త్వరలో శ్రావణ మాసం కూడా ఆరంభంకానున్నది. శుభకార్యా లకు అనుకూలం కావడంతో బంగారం కొను గోలు పెరుగుతుంది. తద్వారా పసిడికి డిమాం డ్ పెరిగి, ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.



# ఎయిర్లైన్స్ లో సాంకేతిక సమస్యతో నిలిచిపోయిన వందలాది విమానాలు

**ఇటీవల విమాన ప్రమాదాలు పెరగడంతోపాటు :** తరచూ సాంకేతిక సమస్యలకు గురవుతున్నాయి. దీనితో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాజాగా అమెరికాలోని అలస్కా,ఎయిర్లైన్స్ లో సాంకేతిక సమస్య రావడంతో వందల విమానాలను ల్యాండ్ చేయాల్సి వచ్చింది.దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి 8గంటల సమయంలోఐటీ సిస్టమ్స్ లో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో అలాస్కా, హారిజోన్ ఎయిర్లైన్స్కు చెందినవిమానాలను ల్యాండ్ చేసినట్లు ఆ సంస్థ తెలిపింది. ప్రయాణీకులకు క్షమాపణలు చెప్పిన ఎయిర్లైన్స్ సియాటెల్ కేంద్రంగా ఈ ఎయిర్లైన్స్ టెక్నికల్ ఇబ్బందుల ప్రభావం సోమవారం సాయంత్రం వరకు ఉండవచ్చని సదరు సంస్థ తెలిపింది. దీనిపై అమెరికా ఎఫ్ఎ వెంటనే స్పందించలేదు.ఈ సాంకేతిక సమస్యతో ఎయిర్లైన్స్ నిర్ణయంతో గమ్యస్థానాలకు చేరాల్సిన విమానాలు నిలిచిపోయాయి. ఈ అంతరాయానికి ఎయిర్లైన్స్ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. తప్పిన పెనుప్రమాదం సరిగ్గా ఏడాదిక్రితం ఇదే విమానయాన సంస్థ కొత్తగా కొనుగోలు చేసిన బోయింగ్ 737 మ్యాక్స్ 9విమానం గాల్లో ఉండగానే తలుపు ఊడిపోయింది. ఈ విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతోపెనుప్రమాదం తప్పింది. అహ్మామాదాబాద్లో విమానం కూలీ, 242 మంది, మరణించడంతోప్రపంచవ్యాప్తంగా విమానాల ప్రయాణం అంటేనే ప్రజల్లో ఉన్న భయం పూర్తిగా సమసిపోలేదు.తరచూ నాణ్యతలోపాలు, సాంకేతిక సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు. గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకుంటామనే భరోసా ఉండడం లేదు.




# మహిళల ప్రపంచ కప్ లో చరిత్ర సృష్టించిన కోనేరు హంపి

**భారత చెస్ ప్రపంచంలో :** మరో గర్వకారణమైన ఘట్టం చేరింది. తెలుగు



రత్నం కోనేరు హంపి ఫిడే మహిళల చెస్ వరల్డ్‌కప్ 2025లో సెమీఫైనల్‌కి చేరిన తొలి భారత మహిళగా చరిత్రలో నిలిచింది. జార్జియాలో జూలై 5 నుండి 29 వరకు జరుగుతున్న ఈ పోటీలో హంపి తన అద్భుతమైన వ్యూహాలతో అందరిని ఆకట్టుకుంది.క్వార్టర్ ఫైనల్‌లో చైనాకు చెందిన యుక్సిన్ సాంగ్‌ను 1.50.5 తేడాతో ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లింది. మొదటి గేమ్‌లో తెల్ల పావులతో ఇంగ్లిష్ ఓపెనింగ్‌ను ప్రదర్శించి, కటలాన్ నిర్మాణంలోకి పయనించిన హంపి 5 3 ఎత్తుల్లో గేమ్‌ను గెలిచింది. రెండవ గేమ్‌లో సాంగ్ జోబావా లండన్ సెటప్‌తో ఆడినా, హంపి రెండు పావులను త్యాగం చేసి, కౌంటర్ ప్లే సాధించింది. చివరకు డ్రా చేసి మొత్తం స్కోర్‌ను 1.50.5గా మార్చింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్ ఈ విజయంతో హంపి 2026 క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించే అవకాశాలను బలపరిచింది. ఈ టోర్నమెంట్ గెలిచిన ఆటగాళ్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌కి అర్హత పొందతారు. అంటే, హంపి మరోసారి ప్రపంచ టైటిల్ దిశగా అడుగులు వేయనుంది.ఇంతకముందు హంపి 2002లో గ్రాండ్‌మాస్టర్ టైటిల్ సాధించింది. 2019, 2024లో వరల్డ్ రాపిడ్ చాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు సెమీఫైనల్ చేరటం, ఆమె సుదీర్ఘ కెరీర్‌లో మరో గొప్ప ఘట్టం. ఈ టోర్నీలో భారత ఆటగాళ్లు అదరగొడుతున్నారు. హంపితో పాటు డి. హరిక, దివ్యా దేశ్‌ముఖ్, ఆర్. వైశాలి కూడా క్వార్టర్ ఫైనల్‌కి చేరారు. ఇది భారత చెస్‌కు గర్వకారణం. హరిక, దివ్యాల మధ్య జరిగిన మ్యాచ్ టైబ్రేక్‌కి వెళ్లగా, వైశాలి మాత్రం తాన్ జాంగ్‌యీ చేతిలో ఓడింది. రెండో గేమ్ సెమీఫైనల్లో టాప్ సీడ్ లీ టింజీ(చైనా)తో హంపి అమీతుమీ తేల్చుకోనుంది. టింజీ క్వార్టర్స్‌లో 20తో జార్జియా ప్లేయర్ ననా జాగ్నిజెను ఓడించింది. మరోవైపు ఇద్దరు భారత అమ్మాయిలు ద్రోణవల్లి హారిక, దివ్య దేశ్‌ముఖ్ మధ్య క్వార్టర్స్ ఫలితం సోమవారం టై బ్రేక్స్‌లో తేలనుంది. ఈ ఇద్దరి మధ్య రెండో గేమ్ కూడా డ్రాగా ముగియడంతో టై బ్రేక్స్ తప్పలేదు. వైశాలి టోర్నీ నుంచి నిష్క్రమించింది. క్వార్టర్స్‌లో ఆమె 0.51.5తో తాన్ జ్యోంగి చేతిలో ఓడింది. రెండో గేమ్‌లో వైశాలి ఓటమి చవిచూసింది. ఈ టోర్నీలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన క్రీడాకారిణులు మహిళల క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధిస్తారు.

## బంగ్లాదేశ్ లో కుప్పకూలిన ఫైటర్ జెట్

**బంగ్లాదేశ్ :** రాజధాని ఢాకాలో సోమవారం ఓ విషాదకర ఘటన చోటు చేసుకుంది. ట్రైనింగ్ కోసం ఎగిరిన నీ7 ఫైటర్ జెట్ అప్రతిష్టితంగా కుప్పకూలింది. ఈ ఘటన ఢాకాలోని ఓ కాలేజీ ప్రాంగణంలో చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా విద్యార్థులు భయంతో పరుగులు తీశారు. విమానం నేలతాకిన వెంటనే మంటలు వ్యాపించాయి. స్థానికులు మరియు కాలేజీ సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఒకరు మృతి, పలువురు గాయాలు ఈ విమాన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరోవైపు పలువురు గాయపడినట్టు తెలుస్తోంది. గాయపడినవారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటివరకు మృతుడి వివరాలు అధికారికంగా వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. వాయుసేన అధికారులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించాయి. ఫైటర్ జెట్ లో సాంకేతిక లోపమా? లేక మానవ తప్పిదమా?

## అలాస్కా, తజికిస్తాన్లో భూకంపం

ఇటీవల కాలంలో తరచుగా భూకంపాలు సంభవిస్తున్నాయి. నిత్యం ఏదో ఒకదేశంలో భూమి కంపిస్తున్నాయి. తాజాగా సోమవారం అలాస్కా, తజికిస్తాన్లో భూకంప ప్రకంపనలు సంభవించినట్లు అక్కడి అధికారులు తెలిపారు. తజికిస్తాన్లో భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.6గా నమోదు కాగా, అలస్కాలో 6.2గా నమోదైంది. ఒకే వారంలో అలాస్కాలో రెండు తీవ్ర భూకంపాలు సంభవించాయి. సునామీ ముప్పు హెచ్చరికలు భూకంపం కారణంగా ప్రజలు మరోసారి భయాందోళనకు గురయ్యారు. అలాస్కా లో ఇప్పటి వరకు చాలా భయంకరమైన భూకంపాలు సంభవించాయి. ఇటీవల జూలై 17వ తేదీన అలాస్కాలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.3 తీవ్రతతో భూకంపం సంభవించడంతో ప్రజలు భయందోళన చెందారు. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు తరచూ భూమి కంపిస్తుండడంతో ఆయాదేశాధినేతలు ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు సునామీ వార్నింగ్ఇ స్తున్నారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని స్థానిక అధికారులు మత్సకారులను హెచ్చరిస్తున్నారు. అయితే ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, తగు జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని చెబుతున్నారు.



# ఈడీపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**సుప్రీం కోర్టు :** ఇటీవల ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అనేక విషయాల్లో జోక్యం చేసుకుంటూ, ప్రత్యర్థుల ఆర్థిక వనరులపై వరుసదాడులకు పాల్పడుతూ, అధికార దుర్వినియోగాలకు పాల్పడుతున్నదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా ప్రతిపక్షాలకు చెందిన రాజకీయ, వ్యాపారవేత్తల ఆర్థిక వనరులపై ఈడీ తరచూ దాడులకు దిగుతూ, విమర్శలకు గురవుతున్నది. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఈడీ పని తీరుపై తీవ్ర వాఖ్యలు చేసింది. రాజకీయ పోరాటంచేయడం అధికార దుర్వినియోగం కిందకు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. పోరా టాలు చేయడానికి ప్రయ త్నించినందుకు ఈడీపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ముడా కెసరెలోని భూమితో పోలిస్తే విజయనగరంలో ల్యాండ్ మార్కెట్ ధర చాలా ఎక్కువగా. ఈ కుంభకోణం,మొత్తం విలువ రూ.3,0004,000 కోట్ల వరకు ఉంటుంది అని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. ఈ క్రమం లో,సిద్ధిరామయ్య భార్య పార్వతికి ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ సమన్లను కర్ణాటక హైకోర్ట్ సింగిల్బెంచ్ జడ్జి జస్టిస్‌ఎం. నాగప్రసన్న క్వాషం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా ఈ తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా ఈడీకి,ఎదురు దెబ్బ తగిలింది. దర్యాప్తు సంస్థపై కోర్టు ఆహం వ్యక్తం చేసింది. కోర్టు బయ టే రాజకీయ యుద్ధాలు మైసూర్ అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ (ముడా) కుంభకోణానికి సంబం ధించిన కేసులో






కుంభకోణం సమా మరోకేసులో విచారణ సందర్భంగా దేశ అత్యు న్నత న్యాయస్థానం ఈడీపై తీవ్ర వ్యాఖ్యల్ని చేసింది. దీనికి సంబంధించిన పూర్తివివరాలు ఇలా ఉన్నాయి.కర్ణాటక సీఎం భార్య భూమి విష యంలో వివాదం, రాజకీయ మైసూరు సమీపం లోని కెసరె గ్రామంలో కర్ణాటక సిద్ధరామయ్య సతీమణి పార్వతికి మూడు ఎకరాల భూమి ఉంది. చట్టపరమైన చర్యల ద్వారా ఆభూమిని ఆమె తన సోదరుడు మల్లికార్జున స్వామికి 2010లో బహుమతిగా ఇచ్చారు. అయితే అబి .వృద్ధి పనుల్లో భాగంగా, ముడా ఆ భూమిని స్వాధీనం చేసుకుని, పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగులప్లాట్లను ఇచ్చింది. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య భార్య పార్వతి, రాష్ట్ర మంత్రి సురేష్లపై జారీ చేసిన సమన్లను కర్ణాటక హైకోర్టు కొట్టి వేయడాన్ని సవాల్ చేస్తూ, ఈడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ను సుప్రింకోర్టు ఈడీ సుప్రీంకోర్టును యించింది. ఈ పిటిషన్ను సుప్రింకోర్టు తిరస్కరించింది.ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్తో కూడిన ధర్మా సనం ఈ సం దర్భంగా ఈడీపై మండిపడింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయటచేసుకోవాలని తెలిపింది. అసలు ఈ పోరాటలకు ఈడీని ఎందుకు వాడు తున్నారని ఆగ్రహం చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జి తీసు కున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని తేల్చిచెప్పింది.

## సాంబారులో విషం కలిపి భర్తను హతమార్చిన భార్య

**క్రైమ్ :** పెళ్లి, పిల్లలు, శాంతియుత జీవితం, ఇవన్నీ ఉన్నా ఓ మహిళ భర్తను హత్య చేయడమే కాకుండా, ఆ కుట్ర వెనుక ప్రేమికుడి భాగస్వామ్యం కూడా ఉండటం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి జిల్లాలో చోటుచేసుకుంది. ధర్మపురి జిల్లా అరూర్ సమీపంలోని కీరైపట్టి గ్రామానికి చెందిన రసూల్ (35) ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్‌గాపనిచేస్తున్నాడు. అతనికి అమ్ముబీ అనే మహిళతో వివాహం కాగా, ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు – ఓ కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. ఇద్దరూ సాదాసీదాగా జీవితం సాగిస్తున్నట్టు కనిపించినా, ఆ ఇంట్లో పెనుముప్పు దాగి ఉంది. అమ్ముబీ ఇంట్లోనే ఉండి పిల్లలను చూసుకునేది. ఈ క్రమంలో ఆమె జీవితంలో లోకేశ్వరన్ అనే వ్యక్తి ప్రవేశించాడు. అతను అదే ఊరిలో సెలూన్ నడుపుతూ ఉంటాడు. వీరి మధ్య అర్థం కాని బంధం ఏర్పడింది. ఆ బంధం ప్రేమగా మారింది.

# వరంగల్‌లో స్పోర్ట్స్ స్కూల్.. క్రికెట్ స్టేడియానికి సీఎం ఆమోదం



తెలంగాణ క్రీడా రంగంలో మైలురాయిగా నిలిచే విధంగా వరంగల్ జిల్లాకు త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రాబోతోంది.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి :** తాజా నిర్ణయం మేరకు, వరంగల్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇదే కాదు, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు కూడా అధికారికంగా ఆమోదం పొందింది. ఈ శుభవార్తను ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్వినిరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా వినిపించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో, స్టేడియం నిర్మాణ అవసరాన్ని వెల్లడించిన ఎమ్మెల్యేల విజ్ఞప్తికి సీఎం రేవంత్ స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అతిపెద్ద నగరంగా అంతర్జాతీయ స్థాయిలో ఉండేలా క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు త్వరలోనే స్థల పరిశీలన చేపట్టి, 10 రోజుల్లో జీవో (బి.వీ.) జారీ చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనితో పాటు రాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించి ఉంది. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధాని చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మామునూరు ఎయిర్‌పోర్ట్, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ తదితర పథకాల కోసం ఇప్ప టికే సుమారు రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించింది ప్రభుత్వం. తాజాగా ఆదివారం హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మె ల్యేలు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కావాలని కోరడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రస్థాయిలో పతకాలు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల సమీపంలోని 50 ఎకరాలు అనువుగా ఉంటుందని సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యేలు వివరించారు. ఉమ్మడి వరంగల్ నుంచి అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన క్రీడా దిగ్గజాలు ఉన్నారని, అందులో ద్రోణాచార్య, అర్జున అవార్డులు అందుకున్న వారు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం హనుమకొండలో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం హనుమకొండలో జవహర్‌లాల్ నెహ్రూ స్టే డియం ఒక్కటే ఉంది. ఇక్కడ అనేక మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారని వివరించారు. స్పోర్ట్స్ స్కూల్ వరం గల్‌లో స్పోర్ట్స్ స్కూల్, క్రికెట్ స్టేడియం నగరానికి మణి హారంగా నిలుస్తాయని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేలు తెలిపారు. ఎమ్మెల్యేల వినతిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి తెలి పారు. ఈమేరకు స్పోర్ట్స్ స్కూల్, స్టేడియం నిర్మాణాలకు కావాల్సిన ప్రతిపాదనలు పరిశీలించి, అవసరమైన విధి విధానాలను రూపొందించాలని సంబంధిత శాఖ సెక్రటరీకి ఫోన్ చేసి ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాగా, త్వరలోనే ఆరెండింటినీ మంజూరు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఒబామా అరెస్టు.. ఏఐ వీడియోపై ట్రంప్ నవ్వులు

**అమెరికాలో :** అమెరికా అధ్యక్షుడిగా రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన రోజునుంచే ట్రంప్ ఏదీ చేసినా అది మీడియాలో సంచలనంగా మారుతున్నది. నిత్యం ఏదో ఒక వార్తతో ట్రంప్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. తాజాగా అమెరికా మా జీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ను అరెస్టు చేసినట్లు అధ్యక్షుడు డొనల్డ్ ట్రంప్ ఓ వీడియోను విడుదల చేశారు. దీనికి సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఓవల్ ఆఫీసులో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్బీఐ) అధికారులు ఒబామాను అరె స్టు చేస్తున్నట్లు ఉన్న వీడియోను ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్లో పోస్టు చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదంటూ ఒబామాపై విమర్శలు గుప్పించారు. ఒబామా చేతికి సంకెళ్లు.. ట్రంప్ నోటిలో నవ్వులు.. ట్రంప్, ఒబామా ఓవల్ ఆఫీసులో మాట్లాడుకుంటుండగా హఠాత్తుగా ఎఫ్బీఐ అధికారులు అక్కడికి వచ్చి, ఒబామాను అరెస్టు చేస్తారు. చేతికి సంకెళ్లు వేసి జైలుకు తీసుకెళ్తారు. ఆ సమయంలో ట్రంప్ హుషారుగా నవ్వుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్గా మారింది. ట్రంప్ దుందుడుకు చర్యలపై ఇప్పటికే పలువురు విమర్శిస్తున్నారు. కొన్ని దేశాలు అయితే ట్రంప్ పై ట్రేడ్వార్కు దిగాయి. దేశాలమధ్య స్నేహసంబంధాలను ట్రంప్ దెబ్బతీస్తున్నారంటే విమర్శిస్తున్నారు. వీటిని ఏమీ పట్టించుకోకుండా ట్రంప్ తన సంచలన నిర్ణయాలను తీసుకుంటూనే ఉన్నారు. ట్రూతోపోస్టులో తన పోస్టింగ్ వ్యాఖ్యల్ని ఆపడం లేదు.



# కొత్త బోనాల పాటతో నాగదుర్గ



**తెలంగాణ** జానపద పాటల రంగంలో తనదైన ముద్ర వేసుకున్న ప్రముఖ కళాకారిణి నాగ దుర్గ నటించిన మరో నూతన పాట ఇటీవల విడుదలైంది. ప్రస్తుతం తెలంగాణలో బోనాల ఉత్సవాలు పతాక స్థాయిలో జరుగుతుండటం తో, ఇప్పటికే పలువురు కళాకారులు అనేక జానపద గీతాలను విడుదల చేసి ప్రజలను ఉర్రూతలూగి స్తున్నారు. ఈ పరంపరలో, నాగ దుర్గ నటించి, నృత్యం చేసిన సుమారు అర డజను పాటలు ఇప్పటికే విడుదలై, శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆమె తన అద్భుతమైన నృత్యం, హావభావాలతో పాటలకు ప్రాణం పోస్తూ, జానపద ప్రియుల హృదయాలను గెలుచుకుంటున్నారు. నడి నెత్తిన బోనం: సరి కొత్త జానపద గీతం ఈ బోనాల సందడిలో, తాజాగానడి నెత్తిన బోనం" అనే మరో పాట విడుదలైంది. ఈ పాట జానపద శైలిలో భక్తిని, ఉత్సాహాన్ని మేళవించి రూపొందించబడింది. ఈ పాటకి సంతోష్ షేరి అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు. ఆయన కలం నుండి జాలువారిన పదాలు, తెలంగాణ సంస్కృతిని, బోనాల ప్రాముఖ్యతను చక్కగా ఆవిష్కరించాయి. ప్రతి పదం భక్తి భావనను, పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ శ్రోతలను ఆకట్టుకుంటుంది. సంగీతం, గానం, నృత్యరీతులు ఈ పాటకు మదీన్ శీరీ తనదైన శైలిలో సంగీతాన్ని సమకూర్చారు. మదీన్ శీరీ అందించిన సంగీతం, పాటలోని భక్తి, ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, శ్రోతలను లీనమయ్యేలా చేస్తుంది. జానపద స్వరాలకు ఆధునిక పోకడలను జోడిస్తూ, శ్రోతలను ఆకట్టుకునేలా స్వరకల్పన చేశారు. వాగ్దేవి తన మధురమైన గాత్రంతో ఈ పాటను ఆలపించారు. ఆమె గానం పాటకి ప్రాణం పోసి, శ్రోతల మనసులను హత్తుకు నేలా చేసింది. గాత్రంలో పలికిన భావం, స్పష్టత పాటని మరో స్థాయికి తీసుకెళ్లాయి.

# అజిత్‌కి తప్పిన పెద్ద ప్రమాదం..

**తల అజిత్ :** అంటే హీరోగానే కాదు, రేసర్‌గా కూడా గుర్తింపు. సినీ ప్రెసెర్షర్ మధ్య కూడా అతడు ట్రాక్‌పై స్పీడ్ తగ్గించడు. యాక్షన్ సీన్లలో దూకుడుగా కనిపించే అజిత్, నిజ జీవితంలోనూ అంతే డేర్‌డెవిల్. 50 ఏళ్లు దాటినా అతడి వేగం తగ్గలేదు. ప్రతి రేస్‌లో కొత్త ఎనర్జీతో దూసుకెళ్తున్నాడు. ఇటలీలో జరిగిన జీటీ4 యూరోపియన్ సిరీస్ రేస్‌లో అతడు ప్రమాదాన్ని ఎదుర్కొన్నాడు. మిసానో ట్రాక్‌పై నిలిచిన కారును ఢీకొన్నా, అతడికి ఎలాంటి గాయాలు కాలేదు. కానీ, రేస్ నుండి తప్పుకోవాల్సి వచ్చింది. స్పీడ్ అతడి జలవిద్య. అదే స్పీడ్ వల్లే కొన్ని సార్లు ప్రమాదాలు ఎదురైనా.. అతడు వెనక్కి తగ్గడంలేదు లేదు. ప్రమాదంలోనూ వినయం.. నిజమైన హీరో! ప్రమాదం జరిగిన తర్వాత ట్రాక్ క్లీన్ చేసే సిబ్బందికి సహాయం చేసిన అజిత్, తన వ్యక్తిత్వాన్ని మరోసారి నిరూపించాడు. అతడి వినయం, గౌరవం చూసి అభిమానులు గర్వపడుతున్నారు. కేవలం డ్రైవర్‌గానే కాకుండా, మానవతా విలువలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందుతున్నాడు. రేసింగ్ పట్ల తల అజిత్ ప్యాషన్ 2003లో ఫార్ములా బీఎండబ్ల్యూ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ప్రవేశించిన అజిత్, తర్వాత ఫార్ములా 2 లోనూ తన ప్రతిభను చాటాడు. మలేషియా, జర్మనీ వంటి దేశాల్లో పలు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. సినిమాలు, రేసింగ్ రెండింటినీ సమాంతరంగా నడుపుతున్నాడు. పద్మభూషణ్‌తో గర్వించదగ్గ గుర్తింపు 2025లో అజిత్‌కు భారత దేశ మూడవ అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ లభించింది. తెరపై మాస్ హీరోగా, రియల్ లైఫ్‌లో స్పీడ్ కింగ్‌గా తల అజిత్ ప్రయాణం కొనసాగుతోంది. రిస్క్‌తో కూడిన జీవితం అయినా, అతడు ఎప్పటికీ వెనక్కి తగ్గడు. ఆ ధైర్యమే అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోంది.





# బీస్ట్ మోడ్ ఆన్ - రామ్ చరణ్ న్యూ లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా!



**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్,** బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది చిత్రం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రగ్గడ్ లుక్‌లో కనిపించనున్నారు. తాజాగా, చంణ్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పెద్ది కోసం ఛేంజోవర్ ప్రారంభమైంది. స్వచ్ఛమైన ధైర్యం. నిజ మైన ఆనందం" అనే క్యాప్షన్‌తో పంచుకున్న ఈ ఫోటోలో లాంగ్ హెయిర్‌తో చరణ్ బీస్ట్‌లా కనిపిస్తున్నారు. ఈ ఫోటో చూసిన మెగా అభిమానులు బీస్ట్ మోడ్ ఆన్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు, ఇది సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. పెద్ది సినిమా నిర్మాణం భారీ స్థాయిలో జరుగుతోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రి మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం కావడం విశేషం. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ దశలో ఉంది.. నబకాంత్ మాస్టర్ ఈ చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు, ఇది యాక్షన్ ప్రియులకు మంచి విజువల్ ట్రీట్ అవుతుందని భావిస్తున్నారు. స్టార్ కాస్ట్ మరియు టీమ్: ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇది వారిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి చిత్రం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇది సినిమాకు మరింత బలం చేకూరుస్తుంది.. ఇక, ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నది ఆస్కార్ అవార్డు విజేత ఎ.ఆర్. రెహమాన్. ఆయన సంగీతం సినిమాకు ఎలాంటి హైప్ తీసుకువస్తుందో వేచి చూడాలి. విడుదల తేదీ: పెద్ది సినిమా 2026 మార్చి 27న, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.. ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి. ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# యాక్సిస్ బ్యాంక్ లో భారీ స్కామ్ 56 మంది పేర్లతో రూ.10.6 కోట్లు దోపిడి

**యాక్సిస్ బ్యాంక్ స్కామ్ :** ముత్తుకూరు (నెల్లూరు) : ముత్తుకూరులో 10కోట్ల 60లక్షల రూపాయలు యాక్సిస్ బ్యాంకులో భారీ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ కుంభకోణంలో కేటుగాళ్లు కీలక పాత్ర వహించారు. అమాయక గిరిజనులకు లోన్లు ఇప్పిస్తామని సుమారుగా 56 మంది పేర్లతో రుణాలు తీసుకుని కాజేసారు. ఫేక్ కంపెనీ ఏర్పాటు చేసి అందులో గిరిజనులను ఉద్యోగులుగా చూపించి వారి పేరు మీద అప్లై చేయించి చేసినవ్యక్తులు ఫేక్ కంపెనీలో ఆరు నెలలు పాటు గిరిజనులకు జీతాలు ఇస్తున్నట్లు స్టేట్మెంట్ క్రియేట్ చేసి లోన్లు తీసుకున్నారు. అయితే ఈ స్కామ్ 2022 24 మధ్య జరిగింది. గిరిజనులను యాక్సిస్ బ్యాక్ యాజమాన్యం లోను కట్టమని నోటీసులు జారీ చేసింది. 2024లో నలుగురి పేరు మీద యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేసారు. ఈ స్కామ్లో బ్యాంకు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు వ్యక్తమోతున్నాయి.




# తన పేరుతో ట్రోఫీ నిర్వహించడంపై జేమ్స్ అండర్సన్ ఏమన్నారంటే?



**జేమ్స్ అండర్సన్ :** ఇంగ్లండ్ క్రికెట్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్, తన 22 సంవత్సరాల సుదీర్ఘ టెస్ట్ కెరీర్‌కి 2024లో ముగింపు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలు ఇచ్చిన ఈ బౌలర్, 40 ఏళ్ల వయసులోనూ యువ ఆటగాళ్లతో పోటీపడుతూ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను ఆశ్చర్యపరిచాడు. అతని విశిష్ట సేవలకు గుర్తింపుగా, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు భారత్‌ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ను అండర్సన్‌టెండూల్కర్ ట్రోఫీగా పునర్నామకరించింది. ఈ ట్రోఫీలో భారత క్రికెట్ గ్రేట్ సచిన్ టెండూల్కర్ పేరుతో పాటు తన పేరును చూడటం అండర్సన్‌కు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచిన్ లాంటి క్రికెట్ దిగ్గజం పక్కన నా పేరు ఉండటం, నా జీవితంలో గర్వించదగిన క్షణం. నేను అతని స్థాయిలో లేనప్పటికీ, మా పేర్లను కలిపి ట్రోఫీకి పెట్టడం గొప్ప గౌరవం," అని అన్నారు. ప్రతిష్టాత్మక పోటీ అండర్సన్ తన కెరీర్‌లో 188 టెస్ట్ మ్యాచ్‌లలో 704 వికెట్లు సాధించాడు. ఇది ఫాస్ట్ బౌలర్‌గా ఇప్పటివరకు అత్యధిక వికెట్లు. భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌ల్లో మాత్రమే ఆయన 149 వికెట్లు తీసి తన ప్రావీణ్యాన్ని మరోసారి నిరూపించాడు. సచిన్ టెండూల్కర్ ను కూడా ఆయన కెరీర్‌లో పలు సందర్భాల్లో ఔట్ చేసిన సందర్భాలు ఉన్నాయి, ఇది వారి మధ్య ప్రతిష్టాత్మక పోటీని గుర్తు చేస్తుంది. ఈ ట్రోఫీకి శ్రీకారం చుట్టిన తొలి సిరీస్ 2025లో జరగగా, ప్రసు_తం ఇంగ్లండ్ జట్టు 21 ఆధిక్యంలో ఉంది. నాలుగో టెస్ట్ జూలై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు సిరీస్‌ను సమం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ట్రోఫీ ఆవిష్కరణ అండర్సన్ రిటైర్మెంట్ తర్వాత మరింత ప్రత్యేకత సంతరించుకుంది. పటౌడీ ట్రోఫీ భారత్, ఇంగ్లండ్‌ల మధ్య తొలి టెస్ట్ సిరీస్‌కు 2007లో 75 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఇరుదేశాల బోర్డులు ఇంగ్లండ్‌లో జరుగబోయే సిరీస్‌ను మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ పేరుతో నిర్వహించాలని నిర్ణయించాయి. అప్పటినుంచి 2024 వరకూ పటౌడీ పేరుతోనే ట్రోఫీని జరిపారు. అయితే నిరుడు జేమ్స్ అండర్సన్ వీడ్కోలు పలకడంతో అతడిని గౌరవించాలనుకుంది ఈసీబీ. అందుకే పటౌడీ ట్రోఫీకి మంగళం పాడి భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ పేరును జతచేసింది. ఈసీబీ ప్రతిపాదనపై వివాదం చెలరేగినా చివరకు పటౌడీ పేరును ట్రోఫీలో కొనసాగిస్తామని మాట ఇచ్చింది ఈసీబీ. విన్నింగ్ కెప్టెన్‌కు పటౌడీ మెడల్ ను కానుకగా ఇస్తామని చెప్పి సమస్యకు ముగింపు పలికింది.

## పవన్ కళ్యాణ్ ఈ ముద్దుగుమ్మలను ఏం చేస్తాడో..?



**టాలీవుడ్ పవన్ కళ్యాణ్ :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం నటిస్తున్న మూడు ప్రధాన చిత్రాలు – హరి హర వీరమల్లు, ఓజీ ఉస్తాద్ భగత్ సింగ్–టాలీవుడ్‌లో భారీ అంచనాలు సృష్టించాయి. ఈ మూడు సినిమాల్లోనూ నటిస్తున్న హీరోయిన్లు ఇప్పుడు ఫోకస్‌లోకి వచ్చారు. నిధి అగర్వాల్, ప్రియాంక మోహన్, శ్రీలీల మరియు రాశీ ఖన్నా – ఈ ముద్దుగుమ్మలు సినిమాల విజయంపై భారీగా ఆధారపడు తున్నారు. సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న ము ద్దుగుమ్మలు ఈ హీరోయిన్స్ అంత గత కొన్ని సినిమాల్లో ఆశించిన స్థాయిలో హిట్ అందుకో లేకపోయారు. నిధి అగర్వాల్ కు ఇస్మార్ట్ శంకర్ తర్వాత సరైన బ్రేక్ రాలేదు. ప్రియాంక మోహన్ తమిళం నుంచి టాలీవుడ్‌కి వచ్చి కొన్ని అవకాశాలు దక్కించుకున్నప్పటికీ, పెద్ద హిట్ దక్కలేదు. శ్రీలీలకి పెద్ద స్థాయిలో హిట్లు ఉన్న ప్పటికీ, వరుస ఫ్లాపుల ప్రభావం ఉంది. రాశీ ఖన్నా కూడా తాజాగా బిజీగా ఉన్నప్పటికీ, కమ ర్షియల్ విజయాల అవసరం ఉంది. పవన్ సినిమాల క్రేజ్‌తో వీరికి తిరుగులేని బ్రేక్ దక్కే అవకాశం కనిపిస్తోంది. పవన్‌తో సినిమా అంటేనే ఓ స్పెషల్ మైలేజ పవన్ కళ్యాణ్‌కు ఉన్న అపార ఫ్యాన్ ఫాలోయింగ్, పవన్‌తో సినిమా అంటేనే ఓ స్పెషల్ మైలేజ పవన్ కళ్యాణ్‌కు ఉన్న అపార ఫ్యాన్ థియేటర్ల వద్ద వచ్చే క్రేజ్ ఈ సినిమాల బాక్సాఫీస్ ఫలితాలపై ప్రభావం చూపనుంది. కనీసం కంటెంట్ ఓ మోస్తరుగా ఉన్నా, పవన్ పవర్‌తో సినిమాలు సూపర్ హిట్లుగా మారే అవకాశం ఉంది. అలాంటి విజయం ఈ ముద్దుగుమ్మలకు ఇండస్ట్రీలో మరిన్ని అవకాశాలను తెరవవచ్చు. కాబట్టి ఇప్పుడు అందరి దృష్టి ఈ సినిమాలపై, మరీ ముఖ్యంగా ఈ హీరోయిన్లకు కలిసొచ్చే అదృష్టంపై ఉంది.

# గ్లింప్స్‌తో అట్టహాసంగా ప్రారంభమైన కాంతార జర్నీ

**కాంతార జర్నీ :** కన్నడలో రూపొంది, యావత్ భారత సినీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన కాంతార సినిమా సృష్టించిన ప్రభంజనం అసాధారణం. విడుదలైన అన్ని భాషల్లోనూ అఖండ విజయం సాధించి, ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఒక సెన్సేషన్ గా నిలిచింది. ఈ చిత్రం హీరోకమ్ డైరెక్టర్ రిషభ్ శెట్టికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది. ఒక పక్కా యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందినప్పటికీ, ఇందులో నిగూఢంగా ఉన్న వైవిధ్యమైన కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కేవలం వినోదాన్నే కాకుండా, సంస్కృతి, సంప్రదాయాలు, నమ్మకాలు, ప్రకృతితో మనిషి సంబంధం వంటి లోతైన అంశాలను స్పృశించి, ఒక కొత్త ఒరవడి సృష్టించింది. ఈ సినిమా కమర్షియల్‌గా విజయం సాధించడమే కాకుండా, విమర్శకుల ప్రశంసలు కూడా పొంది, జాతీయ అవార్డు గెలుచుకోవడం ఈ చిత్ర గొప్పతనానికి నిదర్శనం. కాంతార కేవలం ఒక సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగ అనుభూతిగా ప్రేక్షకుల లో స్థిరపడిపోయింది. దీని విజయం ప్రాంతీయ సినిమా స్థాయిని పెంచింది, మరియు విభిన్న కథాంశాలకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తుందని నిరూపించింది. కాంతార సాధించిన అపూర్వ విజయంతో, ఈ సినిమాకు ప్రీక్వెల్‌గా కాంతార చాప్టర్ 1 తెరకెక్కుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా మేకర్స్ ఒక బిగ్ అప్‌డేట్ ను వెల్లడించారు: ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది. ఈ శుభ వార్తతో పాటు, కాంతార జర్నీ బిగిన్స్ అంటూ ఒక అద్భుతమైన గ్లింప్స్‌ను విడుదల చేసి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ మేకింగ్ వీడియోలో రిషభ్ శెట్టి కాంతార ప్రపంచం ఎలా ఉంటుందో వివరించిన తీరు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఆయన మాటల్లో, కాంతార అంటే కేవలం సినిమా కాదు, మా చరిత్ర" అని స్పష్టం చేశారు. ఈ వీడియోలో కాంతార చిత్రానికి సంబంధించిన అద్భుతమైన విజువల్స్, భారీ మేకింగ్ విలువలు, శక్తివంతమైన క్యాస్టింగ్ మరియు ఇతర సాంకేతిక వివరాలను చూపించారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే, ఇది కేవలం ఒక సినిమా కాదు, ఒక శక్తివంతమైన అనుభవం అనే రిషభ్ శెట్టి మాటలు నిజమనిపిస్తాయి. ఈ మేకింగ్ వీడియోలో కనిపించిన దృశ్యాలు, సినిమా స్థాయిని, మరియు దానిలోని ఎమోషనల్ డెప్త్‌ను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. హోంబలే ఫిలింస్ వంటి ప్రఖ్యాత నిర్మాణ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం, మరోసారి ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఈ గ్లింప్స్ స్పష్టం చేస్తోంది. అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది, మరియు కాంతార చాప్టర్ 1 కూడా మొదటి సినిమా స్థాయిలో విజయం సాదిస్తుందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు. ఈ సినిమా కూడా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే అవకాశం ఉంది.



# ఇకపై వీటి ఆధారంగానే హెచ్ - 1 బీ వీసా జారీ!

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ :** రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునుం చేవిదేశీయులకు చుక్కలు చూపి స్తున్నారు. ప్రత్యే కంగా వలసదారులపై కొరడానుఝుళిపిస్తున్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా భారతీయులను ఇండియాకు ప్రత్యే కవిమానంలో వెనక్కిపంపిన విషయం విధితమే. అక్రమ వలసదారులను వెనక్కి పంపడమే కాకుండా, కొత్తగా అమెరికాకు వచ్చే వారిపై పలు ఆంక్షలను విధిస్తున్నారు. దీనిలో భాగంగా వీసా నిబంధనల్లో పలు కఠిననియ మాలకు నిర్ణయాలు తీసుకున్నారు. డిపార్డ్ మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ ఓ ప్రతిపాదనను శ్వేతసౌధంలోని ఇన్ఫర్మేషన్ అండ్ రెగ్యూలేటరీ అఫైర్స్ ఫర్ రివ్యూ కార్యాలయానికిపంపింది. హెచ్1 బీ వీసాలు జారీ పరిమితిని ఏటా కాంగ్రెస్ నిర్ణయిస్తుంది. ప్రస్తుతం అది 85,000గా ఉన్నాయి. వీటిలో 20,000 వీసాలు మాస్టర్స్ డిగ్రీ చేసిన వర్కర్ల కోసం చేశా రు. ఎలాంటి పరి మితి లేని వీసాలను విశ్వ విద్యాలయాల్లోని పరిశోధన విభాగాల కోసం జారీ చేస్తారు. లాటరీ విధానం ఉండకపోవచ్చు.. రిజర్వుతాజాగా ఈ విధానాన్ని నిలిపివేసినట్లు ఇటీవల యూఎస్ సిటి జన్ షిప్ అండ్ ఇమి గ్రేషన్ సర్వీసెస్ప్ర కటించింది. దీనికి కారణం 20 26 వార్షిక పరిమితికి తగినన్ని దరఖాస్తులు రావడమే. దీంతో2026 ఏడాదికి లాటరీ విధానం బహుశా ఉండకపోవచ్చని అధి కారులు భావి స్తున్నారు. లాటరీవిధానంలో వీసా దారు లను ఎంపిక చేస్తారు. జీతం, సీనియార్టీ ఆధారం గా వీసాలు జారీ చేస్తేవాటి ఆర్థిక విలువలు 88 శాతం పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ట్రంప్ రెండోసారిఅధికారంలోకి వచ్చాక పోస్టుకు ఆఫర్ చేస్తున్న వేతనం ఆధారం గా వీసా లు జారీ చేశారు. డీవాచ్ఎస్ పంపిన ప్రతి పాదనపై వెయ్యి వరకు పబ్లిక్ కావమెంట్లు వచ్చి నట్లు బ్లూమ్ బెర్గ్ రిపోర్ట్ చేసింది. తమ దేశ చట్టా లకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ట్రంప్ ప్రకటిం చడ మేకాక ఇప్పటికే పలువురి విద్యార్థులపై చర్యలు తీసుకున్నారు. ఉన్న పళంగా దేశాన్ని వదిలేసి వెళ్లాల్సిందిగా హుకుం జారీ చేసిన సంగతి తెలిసిందే.

